ప్రజాశక్తి

ఆదివారం 2 ఫిబ్రవరి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కేంద్ర బడ్జెట్‌పై పార్టీలు, సంస్థల అభిప్రాయాలు 8లో

అమరావతి మాటే లేదు

కేంద్ర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు - రాష్ట్రం విస్మరణకు గురైందని విమర్శలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ లోక్‌సభలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్రం ప్రస్తావన లేకపోవడం ఒకెత్తయితే కేంద్ర ప్రభుత్వ బాధ్యతైన రాజధాని అమరావతి నిర్మాణం గురించీ లేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఎన్‌డిఎ ప్రభుత్వం మళ్లీ మోసం చేసిందని పలువురు పెదవి విరుస్తున్నారు. బడ్జెట్‌లో వివిధ తరగతుల ప్రజలకు రాయితీలు ప్రకటించినా మరికొంత మందిపై పన్నుల భారమూ మోపారు. మధ్య తరగతి ప్రజలకు ఆదాయం పన్నులో భారీ మినహాయింపులిచ్చారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు రిబేటు ఇచ్చారు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు ధరల నియంత్రణకు బడ్జెట్‌లో ప్రాధాన్యమివ్వలేదు. కొన్ని ఔషధాలకు మాత్రం స్వల్పంగా ధరలు తగ్గించారు. ప్రభుత్వ రంగసంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల విక్రయానికి ప్రణాళిక రూపొందించడం ద్వారా ప్రైవేటు, కార్పొరేట్ రంగాలకు ఊతం ఇచ్చినట్టయింది. బీమా రంగంలో ఉన్న ఎఫ్‌డిఐల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచడం ద్వారా మొత్తం ప్రైవేటు రంగానికి ద్వారాలు తెరవడం ద్వారా ప్రభుత్వం బీమా సంస్థలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందనే విమర్శలు వస్తున్నాయి. సీనియర్ సిటిజెన్స్‌కు వడ్డీ మినహాయింపులు, అద్దె వసూలుపై రూ.6 లక్షల వరకు మినహాయింపు ఇచ్చారు.

రాష్ట్రానికి నిరాశ మిగిల్చింది

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి నిరాశ మిగిలిచ్చింది. విభజన చట్టం హామీల అమలుకు నిధులు కేటాయించలేదు. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త సంస్థలు కేటాయించలేదు. రాజధానికి ప్రపంచ బ్యాంకు ఇచ్చే రుణం గ్రాంట్‌గా పేర్కొనలేదు. వ్యవసాయ రంగ పునరుజ్జీవానికి తగిన చర్యలు ప్రకటించలేదు. ఉపాధి పెంచేదిగా బడ్జెట్ ప్రతిపాదనలు లేవు. విద్యుత్ రంగాన్ని, పట్టణ రంగాన్ని ప్రైవేటీకరించే దిశగా చర్యలు ప్రకటించారు. ప్రైవేటుకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారు.

నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలో భాగంగా బృంద చర్చల్లో సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల ప్రతినిధులు

ప్రతినిధుల సభలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, ఇ.అప్పారావు, ఎవిఎన్ గోపాలరావు, ఎస్ ఆంజనేయులు నాయక్



జ్యోతిని వెలిగిస్తున్న రాయపాటి శ్రీనివాస్, తదితరులు.

వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

న్యాయవాద వృత్తిలో రాణించాలంటే భాషా నైపుణ్యాల తోపాటు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జెసి న్యాయ కళాశాల పాలకమండలి ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్ అన్నారు. జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాల ఆధ్వర్యంలో నాల్గవ జాతీయస్థాయి ముట్కోట్ పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ విస్తత పఠనానికి గ్రంథాలయాలు తోడ్పడతాయని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి నాగార్జునా ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి పోటీల వలన విద్యార్థులలో పోరాట స్ఫూర్తి అలవడుతుందన్నారు. జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పి.గోపీచంద్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం నిరంతరాయంగా ముట్కోట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సిహెచ్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ విద్యాసంస్థల నుండి 35 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్-1954 అంశంపై రెండ్రోజులు పోటీలుంటాయని తెలిపారు.

రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల్ని సత్కరిస్తున్న జిల్లా నాయకులు

ఎపిఎన్‌జిఒ నాయకులకు ఘనస్వాగతం

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, త్వరలో అన్ని సమస్యలూ తీరిపోతాయని ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి అన్నారు.గుంటూరు డిఎంహెచ్ఒ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అనంతరం గుంటూరు ఎన్‌జిఒ హోంకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డితోపాటు, ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్‌కు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, ఇతర నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భగా వారు మీడియాతో మాట్లాడుతూ పిఆర్‌సి కమిటీ నియామకం, రావలసిన బకాయిలు డి.ఎలు, ఎపి.జి.ఎల్.ఐ, జి.పి.ఫ్, సరండర్ లీవును, యం.పి.హె.చ్.ఎ.ల తొలగింపు సమస్యలను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లామని, అన్ని సమస్యలు దశలవారీగా సాధ్యమైనంత త్వరగా తీరిపోతాయని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, రాష్ట్రఉపాధ్యక్షులు రమణ, షేక్.షరీఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి రంగారావు, రంజిత్ నాయుడు, కృష్ణారెడ్డి, జిల్లా, తాలూకా నాయకులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీకి రేపు జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు జిఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి డి.సి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ కంపార్ట్‌మెంట్, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి, జిఎంసి అదనపు కమిషనర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 10.30 గంటలకు పోలింగ్ ప్రారంభమయ్యి మధ్యాన్నం 3 గంటలకు ముగుస్తుందన్నారు. ఎన్నికలలో ఓటు వేయు అభ్యర్థులు (కార్పొరేటర్లు) మాత్రమే నగరపాలక సంస్థ కార్యాలయం, ఎన్నికల కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, ఓటు వేయు ప్రతి ఒక్కరూ నగర పాలక సంస్థ జారీచేసిన గుర్తింపు కార్డు తో పోలింగ్‌కు హాజరవ్వాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే సిబ్బంది నియామకం, శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. పోలింగ్ రోజు ఉదయం 8 గంటలకల్లా ఎన్నికల విధులకు హాజరుకావాలన్నారు. ఎన్నికల నిర్వహణకు మూడంచెల భద్రత, పోలీస్ బందోబస్తుతో పోలింగ్ జరుగుతుందని, ఇప్పటికే లాలాపేట పోలీస్ అధికారులు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారన్నారు. పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందని, అనంతరం ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిల్ సెక్రెటరీ పి.శ్రీనివాసరావు, ఓటర్ల గుర్తింపు అధికారి, జిఎంసి మేనేజర్ షేక్ బాలాజీబాషా, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మనాభరావు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కమిషనర్

రెండో రోజు హోరెత్తిన కళారూపాలు

ప్రజాశక్తి-గుంటూరు

అఖిలభారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఒ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న సభల్లో భాగంగా శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి జానపద, ఆదివాసి కళాకారుల ప్రదర్శనలిచ్చారు. ఐపీఎల్ఎఫ్‌సి నాయకులు రమణప్రసాద్, శ్రీదేవి పర్యవేక్షణలో కళాకారులు హోరెత్తించాయి. ఆదివాసి పిల్లల అల్లూరి సీతారామరాజు బుర్రకథ, కోల్‌కతా సాంస్కృతిక సంస్థ చక్ర గౌతమ్ ముఖర్జీ బృందం ప్రదర్శించిన కెనో నమానుష్ నాటకం, సోషల్ మీడియా ప్రభావంపై బాలల నాటకం, కొమ్ము నృత్యాలు, సామాజిక చైతన్యాన్ని నింపే గజల్ పాటలు, వేణుగానం ఉర్రూతలూగించాయి. ఆర్ట్ ఫిలిం హీరో భూపాల్ మాట్లాడుతూ ప్రజల మానసిక ఎదుగుదలకు సాహిత్యం, కళారూపాలు దోహదం చేస్తాయన్నారు. అంకురం సినీ దర్శకులు సి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సినిమాలు ప్రజలను వెర్రితలలు వేస్తూ ఉన్మాదానికి గురిచేసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిలభారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక లాంటి సంస్థలు ప్రజలలో నిరంతరం చైతన్యం రగిలించి సాహిత్య, సాంస్కృతిక, కళారూపాల, వారసత్వాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు దివి కుమార్, కార్యదర్శి డాక్టర్ బి.అరుణ పాల్గొన్నారు.

బుర్రకథ ప్రదర్శిస్తున్న మహిళా కళాకారులు

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న డిఇఒ రేణుక

విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల్లోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీసేందుకు పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి అధికారి సివి రేణుక అన్నారు. హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులకు 'క్రాఫ్టర్స్' పేరుతో క్విజ్, నృత్యం, అనుకరణ, చేతిరాత, సింగింగ్, క్రాఫ్ట్, క్రియేటివ్, కన్వ, నేచురల్, తదితర 14 అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో డిఇఒ ముఖ్య అతిథిగా పాల్గొని నగదు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ గెలుపోటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ చెరువు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ ఫ్యూచర్ ఇండియా వైబ్రేట్ ఇండియా అనే ప్రధాని నినాదాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు మెరుగైన పౌరులుగా ఎదిగేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నం సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ వజ్రాల నర్సిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా మనోవికాసం

ప్రజాశక్తి-గుంటూరు : నవ్యాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో విద్యా ప్రమాణాలు అత్యంత ముఖ్యమని, విద్యార్థి దశలో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టేందుకు, భావి శాస్త్రవేత్తలుగా రాణించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. స్థానిక పాతగుంటూరు కన్నా స్కూల్ విద్యార్థుల 'ఆల్రౌండ్ టాలెంట్ ఎగ్జిబిషన్ -2025' ను ఎమ్మెల్సీ శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని కాలదన్ని నాలుగున్నర దశాబ్దాలుగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల స్థాపించి వేలాది మందిని తీర్చి దిద్దుతున్న కన్నా మాస్టర్ సేవలు ఆదర్శప్రాయం అన్నారు. కన్నా విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ అధునాతన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి దోహదం చేస్తున్న ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, బయాలజీ, బోటనీ, తెలుగు నమూనాలు 300కు పైగా విద్యార్థులే స్వయంగా తయారు చేసుకొని ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. వైజ్ఞానిక ప్రదర్శనలతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా స్కిట్స్, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పాఠశాలల విద్యార్థులు శని, ఆదివారాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచితంగా ప్రదర్శన వీక్షించే అవకాశం కల్పించమన్నారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు, అడ్మినిస్ట్రేటర్ కె.శ్రీదేవి, ఇన్‌ఛార్జి హెచ్.ఎం.రత్నకుమారి పాల్గొన్నారు.

తహశీల్దార్ వారి కార్యాలయం, నరసరావుపేట మండలం

ఆర్.సి. నెం. 21/2025- డిటి **తేది : 16-1-2025**

నోటీసు

నరసరావుపేట మండలం, ఉప్పలపాడు గ్రామ సర్వే నెంబర్ 13-ఎఫ్3 ఎల్.పి. నెం. 204 నందు య. 0.07 సెంట్లు వ్యవసాయభూమి పోన్నపాటి కోటిరెడ్డి, తండ్రి : కోటిరెడ్డి అనువారి పేరు వెబ్‌ల్యాండ్ అడంగల్ నందు నమోదై వుంది. సదరు వ్యవసాయ భూమికి సంబంధించిన పోన్నపాటి కోటిరెడ్డి, తండ్రి : కోటిరెడ్డి అనువారు మీరు ఈ నోటీసు జారీ చేసిన 7 రోజుల లోపు అనగా ది. 23-01-2025న మధ్యాహ్నం 3-00 గం.లకు ఒరిజినల్ దస్తావేజులు మరియు సంబంధిత కాగితములతో తహశీల్దారు వారి కార్యాలయం నరసరావుపేట వారి వద్ద హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

సం/- కె.వేణుగోపాలరావు, తహశీల్దారు,
నరసరావుపేట మండలం.

In the court of the Hon'ble Prl. Civil Judge (Jr. Division), Sattenapalli
I.A. No. 309/2022 in O.S. 90/2016

Between:
అనుముల మరియదాసు .... వాది
మరియు
జాగర్లమూడి వెంకటేశ్వర్లు అండ్ అదర్స్ ... ప్రతివాది
టు
ఆర్5 : జాగర్లమూడి శ్రీనివాసరావు, తండ్రి : లేటు వెంకటేశ్వర్లు, నివాసం : సిరిపురం గ్రామం, మేడికొండూరు మండలం, సత్తెనపల్లి డి.ఎం.సి.

పై నెంబరు గల పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 05-02-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది : 05-02-2025

బి.ఎల్.చిన్నయ్య,
పిటీషనర్/వాది తరఫు న్యాయవాది,
సత్తెనపల్లి. సెల్ : 9848771757

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా న్యాయస్థానం,
నరసరావుపేట, పల్నాడు జిల్లా
ఎం.వి.ఓ.పి. నెం. 22/23

బిట్వీన్ :
జొన్నలగడ్డ భూలక్ష్మి అండ్ అదర్స్ .... పిటీషనర్స్
అండ్
బుట్టి సాంబయ్య అండ్ అదర్స్ .... రెస్పాండెంట్స్
ఆర్1 :
బుట్టి సాంబయ్య, తండ్రి : రామకోటయ్య, వయస్సు 45 సం॥లు, కర్లకుంట గ్రామం, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా, ఎ.పి.

పై నెంబరు ఎం.వి.ఓ.పి. నందు నేను పిటీషనరు అయివున్నారు. పై నెంబరు ఎం.వి.ఓ.పి. నందు శ్రీ కోర్టువారి ద్వారా (ఆర్1) 1వ రెస్పాండెంట్ అయిన మీరు శ్రీయుత కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు జారీ చేసినను తీసుకోని యెడల శ్రీయుత కోర్టువారి ద్వారా ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియ పరచడమైనది. ది.21-2-2025న వాయిదా అయి వున్నది. కావున మీరుగాని, మీ వకీలు ద్వారా గానీ శ్రీయుత కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించబడునని తెలియపరచడ మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 21-2-2025

పి.చక్రపాణి, అడ్వకేట్,
కె.బి.ఆర్. కాంప్లెక్స్, షాప్ నెం. 64,
నరసరావుపేట. సెల్ : 98856 44263

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 146/2016

పబ్బర్తి సుబ్బులు ...... వాది
వర్సెస్
1) సింగరి యోగేశ్వరరావు మరియు ఇతరులు .... ప్రతివాదులు
డి-4) ముస్తేపల్లి సత్యనారాయణ,
భార్య: లేట్ సత్యవతి
డి-5) ముస్తేపల్లి సతీష్
తండ్రి: సత్యనారాయణ
డి-6), సింగరి క్రిష్ణవేణి
తండ్రి: సత్యనారాయణ
అందరి నివాసం: చర్చి బజార్,
అంబేద్కర్ సెంటర్, శ్రీనివాస స్టూడియో లైన్,
బత్తినేని నాగేశ్వరరావు ఇంటి ప్రక్కన, మాచర్ల,
పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో కోర్టు వారు దావా నోటీసులు జారీ చేసిననూ ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున 10-02-2025 తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయంగా కానీ, మీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : 10-02-2025

ఇ.శారద,
అడ్వకేట్, మార్కాపురం.

ప్రతి ఆటోకూ ట్రాఫిక్ పోలీస్ నంబర్ తప్పనిసరి

ఈనెలాఖరులోగా వేయించుకోవాలి : ఎస్పీ సతీష్‌కుమార్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ నంబర్ అనేది ఆధార్ నంబర్ వంటిదని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అన్నారు. స్థానిక పాత గుంటూరు తూర్పు ట్రాఫిక్ స్టేషన్ వద్ద ఆటోలకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ నంబర్ల కేటాయింపును ఎస్పీ శనివారం ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఆటో ప్రయాణికులకు తాము ప్రయాణిస్తున్న ఆటోలకి సంబంధించిన పూర్తి వివరాలను అందుబాటులో ఉంచడంతో పాటు, వారు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి భరోసా కల్పించడమే ఈ ట్రాఫిక్ పోలీస్ నంబరు కేటాయింపు ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రతిఒక్క ఆటో డ్రైవరు, ఓనర్లు ఈ ట్రాఫిక్ పోలీస్ నంబరు తప్పక తీసుకోవాలన్నారు. నంబర్ తీసుకోవాలంటే ఆటో ఓనర్, డ్రైవర్లు తమ వాహనం యొక్క పూర్తి వివరాలుతో పాటు తమ ఆధార్ కార్డులను, డ్రైవింగ్ లైసెన్స్‌ను, పాస్‌పోర్టు

మాట్లాడుతున్న ఎస్‌పి సతీష్‌కుమార్

సైజు ఫొటోలను పోలీసులకు ఇవ్వాలని తెలిపారు. ఆ వివరాలను పోలీసులు తమ వద్దున్న ప్రత్యేకమైన వెబ్‌సైట్‌లో పొందుపరిచి, ఆ వివరాలతో కూడిన ఒక క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన ప్రత్యేకమైన ట్రాఫిక్ పోలీస్ నంబర్ కలిగిన స్టిక్కర్‌ను ఆటోల డ్రైవర్లు, ఓనర్లలకు అందిస్తామన్నారు. ఈనెల 28వ తేదీ లోపు ట్రాఫిక్ పోలీసు నంబర్లను తప్పనిసరిగా ప్రతి ఆటోపైనా కనిపించేలా అంటించాలని తెలిపారు. దీనివల్ల ఆటోలు ఎక్కే ప్రయాణికులకు మాత్రమే కాకుండా ప్రజలకు, సీసీ కెమెరాలకు కూడా ఈ ట్రాఫిక్ పోలీస్ నంబర్లు స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు. ఎప్పుడైనా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు, ప్రయాణికులు ఆటోల్లో తమ విలువైన వస్తువులు మర్చిపోయినప్పుడు, ఆటోలను దొంగిలించి ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినప్పుడు ఈ ట్రాఫిక్ పోలీసు నంబర్ ఆధారంగా కనిపెట్టడానికి వీలవుతుందని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినప్పుడు కూడా సీసీ కెమెరాల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీఎస్పీ పి.రమేష్, ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్, ఎస్‌ఐలు రవీంద్రబ ాబు, శ్రీహరి, సాంబశివరావు నాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రవికుమార్

150 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి రైల్వేస్టేషన్ వద్ద ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ రవికుమార్ తెలిపారు. వారి నుంచి కిలో 150 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. శనివారం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ మన్యం జిల్లా పాడేరుకు చెందిన విజయ్‌కుమార్ వద్ద కొనుగోలు చేసిన గంజాయిని తాడేపల్లికి చెందిన గాజుల హరీష్‌కుమార్, నాగమణి, రోజా పొట్లాలుగా చుట్టి సరఫరా చేస్తున్నారని అన్నారు. వీరి ముగ్గురిపై క్రైమ్ నెంబర్ 45/2025 కేసు నమోదు చేసి రిమాండ్ పంపించనున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీతో పాటు డి.ఎస్.పి మురళీకష్ణ, తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రవికుమార్

ఆటో బోల్తా - ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలం లోని నాగులపాడు గ్రామం బాపట్ల రోడ్డు వద్ద సాగర్ కాలవ సమీపంలో ఆటో బోల్తా పడిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. కొమ్మూరు వైపు నుంచి పెదనందిపాడుకు వస్తున్న అశోక్ లేలాండ్ ఆటో అధిక వేగంతో రావడంతో బోల్తా పడిందని స్థానికులు చెప్పారు. ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి సీరియస్‌గా ఉంది. 108 అంబులెన్స్ సమయానికి రాకపోవడంతో ప్రైవేట్ వాహనంలో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తీసుకువెళ్లారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ మార్కండేయ స్వామి వారి జయంతి సందర్భంగా మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి నాంచారమ్మ ప్రాంగణంలోని శ్రీ భద్రవతీ సమేత భావనరసి స్వామి వారి దేవాలయంలో ఈ మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కండేయ స్వామి వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చింతకింది కనకయ్య, ఉపాధ్య క్షులు గుత్తికొండ ధనంజయరావు,ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేర స్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, సహాయ కార్య దర్శి రామనాథం పూర్ణచంద్రరావు, వంగర లక్ష్మయ్య, జంజనం బిక్షారావు, బిట్రు భాస్కరరావు, దామర్ల కనక లింగేశ్వరరావు, కొల్లి శివాజీ, రామనాథం పరమేశ్వరరావు, దామర్ల సుబ్బారావు,

మార్కండేయ చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

సిరికోటి త్రినాధస్వామి, అవ్వరు శ్రీనివాసరావు, జంజనం హను మంతరావు, ప్రసాదు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ మృతి

ప్రజాశక్తి - తెనాలి

ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానిక ఆర్ఆర్ నగర్‌కు చెందిన గంగా భవాని(42) మానసిక సమస్యతో బాధపడుతోంది. గత నెల 30వ తేదీన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను స్థానికంగా ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యాయత్నంపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

మద్యానికి డబ్బులివ్వలేదని వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ నాజరుపేటకు చెందిన బసవయ్య వద్ద అంగలకుదురుకు చెందిన అనిల్ ఆటోలు అద్దెకు తీసుకునే వాడు. అనిల్‌తో పాటు ఇస్లాంపేటకు చెందిన జి.వేణు, అతని స్నేహితుడు రాము శుక్ర వారం రాత్రి మద్యం తాగడానికి బసవయ్యను డబ్బులు అడుగగా అతను నిరాకరిం చాడు. తమ వద్ద ఉన్న కత్తితో అతని గొంతుపై పొడిచారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

సమావేశంలో మాట్లాడుతున్న వినుకొండ సిఐ ప్రభాకర్

ప్రజాశక్తి - వినుకొండ

వినకొండ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో మోటార్ సైకిల్ ను అపహరించిన బైక్ దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు వినుకొండ రూరల్ సిఐ బి. ప్రభాకర్ తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన వనిపెంట బాల కాశిరెడ్డి, నూజెండ్ల మండలం రవ్వారం గ్రామానికి చెందిన పడిగపాటి గురువారెడ్డి బైకు దొంగతనాలకు పాల్పడుతూ వినకొండ పరిసర ప్రాంతాల్లో రూ8,50,000 విలువైన16 మోటార్ సైకిళ్ళను పహరించినట్లు తెలిపారు. వినుకొండ సర్కిల్ ప్రాంతంలో కొంతకాలంగా నిఘా పెట్టామన్నారు. శనివారం ఉదయం నూజండ్ల గ్రామంలో బైకు దొంగలు ఉన్నారని అందిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో అక్కడికి వెళ్లి ముద్దాయిలని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టామన్నారు. రవ్వారం కొండ వెనక భాగంలో దాచిన 16 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఎంతో చాకచక్యంగా కేసును ఛేదించిన అయినవోలు ఎస్సై బి.వి. కష్ణారావు, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

ఎటిఎంలో నగదు చోరీకి యత్నం

ప్రజాశక్తి- మాచర్ల

గుర్తు తెలియని వ్యక్తులు ఎటిఎంలో నగదు చోరీకి యత్నించిన సంఘ టన శుక్రవారం రాత్రి మాచర్ల పట్టణంలో చోటు చేసుకొంది. వివరాలు ప్రకారం.. పట్టణ మెయిన్ రోడ్డు కళామందిర్ సెంటర్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఎంటిఎంలో నగదు దొంగిలించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు యత్నించారు. ఎటిఎం మెషీన్‌ను పగల గొట్టేందుకు విశ్వప్రయత్నం చేశారు. వారి ప్రయత్నం ఫలించకపోవడంతో అక్కడి నుంచి జారుకున్నారు. సంఘటనలో మెషీన్ పాక్షికంగా దెబ్బతింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాక్షికంగా దెబ్బతిన్న ఎంటిఎం మెషన్

దానబోయినను సన్మానిస్తున్న ఎల్ఐసి ప్రతినిధులు

'దానబోయిన'కు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

తాడేపల్లిలో ఎల్ఐసీ ఏజెంట్‌గా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ ఎల్ఐసీ ఏజెంట్ దానబోయిన సుందరరావు యాదవ్‌ను శనివారం గుంటూరు బ్రాంచ్ ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుందరరావుయాదవ్, పూర్ణ కుమారి దంపతులను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జీ. ప్రభాకరరావు, అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి, సిల్వర్ జూబ్లీ మెమొంటోను అందజేశారు. అనంతరం ప్రభాకరరావు మాట్లాడుతూ సుందరరావు యాదవ్ ఎల్ఐసీ ఏజెంట్, రాజకీయ నాయకునిగా సమాజంలో యాదవ్ విశిష్ట సేవలు అందిస్తున్నారని, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఎల్ఐసీకి, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కే రాజారావు, కోశాధికారి వై శ్రీనివాసరావు (వైయస్సార్), మాజీ అధ్యక్షులు బీవీ రాఘవయ్య, ఏజెంట్ మిత్రులు ఏ శ్రీనివాసరావు, డీవీ నరసయ్య పాల్గొన్నారు.

సేఫ్టీ జాకెట్స్‌ను విడుదల చేస్తున్న గుంటూరు జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్, మణిపాల్‌హాస్పిటల్ సిబ్బంది

ట్రాఫిక్ పోలీసులకు సేఫ్టీ జాకెట్లు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రపంచ కేన్సర్ డే (ఫిబ్రవరి 4) సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ వారు ట్రాఫిక్ పోలీసు శాఖ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సేఫ్టీ జాకెట్స్‌ను శనివారం గుంటూరు జిల్లా ఎస్. పి. ఎస్.సతీష్ కుమార్, మణిపాల్ హాస్పిటల్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆన్ కాలజీ డా. రామకష్ణ, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ హెడ్ రామాంజనేయ రెడ్డి విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా 'ప్రత్యేకతతో ఐక్యత'అనే నినాదం తో నిర్వహించనున్న క్యాన్సర్ డే పోస్టర్‌ను ఎస్‌పి మణిపాల్ హాస్పిటల్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. వినూత్న రీతిలో కేన్సర్ డేని నిర్వహించనున్న హాస్పిటల్ సిబ్బందిని ఎస్.పి. అభినందించారు.

పరిశా సర్దార్‌కు రెండుస్టార్‌ల పట్టిఅందజేస్తున్న కల్నల్ చంద్రశేఖర్

ఎన్‌సిసి అధికారి పరిశా సర్ధార్‌కు ప్రమోషన్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

శ్రీరావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ఎన్‌సిసి అధికారి పరిశా సర్దార్‌కు సెకండ్ ఆఫీసర్‌గా పదో న్నతి లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుని షేక్ మౌలాబి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎం.చంద్రశేఖర్, 22వ ఆంధ్ర బెటాలియన్ ఆఫీసియేటింగ్ కామాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జె మహేష్ రెండు స్టారుల పట్టిని పాఠశాల ఎన్‌సిసి అధికారికి అలంకరించారు. ఉపాధ్యాయులు అభినందించారు.

కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ...

ప్రజాశక్తి - అమరావతి
ఈ నెల 27న జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ ప్రజాసంఘాల నాయకులు విస్తృత ప్రచారం చేపడుతున్నారు. శనివారం అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురం, అమరావతి బండ చేను కాలనీలో పట్టభద్రుల ఓటర్లను కలిశారు. కెఎస్ లక్ష్మణరావుకు ప్రథమ ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ విద్యావంతుడు, మేధావి, నిస్వార్థ ప్రజా సేవకుడు.. ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, కర్షక, నిరుద్యోగ, ప్రజా సమస్యలపై నిరంతరం శాసనమండలిలో మాట్లాడుతున్న ప్రజా గొంతుక లక్ష్మణరావు అని తెలిపారు.

5న వైసిపి 'ఫీజు పోరు'

ప్రజాశక్తి- మాచర్ల
ఈనెల 5న తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఫీజు పోరు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.3,900 కోట్లు బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు వివరించారు. ఆ రోజున పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్‌కు వినతి పత్రం అందించే కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చీపురు పట్టి.. రోడ్లూడ్చిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట పట్టణంలోని 15 వ వార్డులో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టి రోడ్లను ఊడ్చి, మురుగు కాలువలలోని పూడికను తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల శుభ్రత వల్ల ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణలో నరసరావుపేట నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్వారీ తవ్వకాల ప్రదేశం

క్వారీతో జీవనం దుర్భరం

- వెంటనే మూసివేతకు చర్యలు తీసుకోవాలి
- జయపురం గ్రామస్తుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - వినుకొండ
మండలంలోని గోకనకొండ గ్రామం వద్ద గల స్వస్తిక్ ఎక్స్పోర్ట్స్ గ్రానైట్ క్వారీని వెంటనే మూసివేసి ప్రజలకు, మూగజీవాల ప్రాణాలకు రక్షణ కల్పించాలని జయపురం గ్రామం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీవాసులు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసిన విదితమే. ఈ నేపథ్యంలో చీఫ్ విప్ ఆదేశాల మేరకు మైనింగ్ ఏడీ నాగిని శనివారం క్వారీని సందర్శించి విచారణ చేపట్టారు. క్వారీలో అక్రమ బ్లాస్టింగ్ చేయడం వల్ల కాలనీపై రాళ్లు పడుతున్నాయని, నివాస గృహాల గోడలు, ఇల్లు పగిలి బీటలు వారుతున్నాయని.. 200 అడుగులకు పైగా క్వారీ లోతు తీయడం వల్ల నీరు నిలిచి, గుంతల్లో మూగజీవాలు పడి చనిపోతున్నాయని స్థానికులు వివరించారు. ప్రధాన రోడ్డుకు పక్కనే క్వారీ ఉండడంతో ప్రజలు భయాందోళన మధ్య రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. క్వారీ వైపు వెళ్లిన చిన్న పిల్లలు కాలుజారిపడి ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. కాలనీకి 50 మీటర్ల దూరంలో క్వారీ ఉండటం, బ్లాస్టింగ్‌ల వల్ల ధ్వనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన గ్రానైట్ క్వారీని వెంటనే మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.

పరిశీలిస్తున్న అధికారులు

స్థానికుల ఇబ్బందులు, అభ్యంతరాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఏడీ తెలిపారు.

మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు మంచి రోజులు

- పవర్ గ్రిడ్ చేయూతతో అప్‌గ్రేడ్ కానున్న ఆసుపత్రి
- వైద్య పరికాల కొనుగోలుకు రూ.72.98 లక్షల ఆర్థిక సహాయం

ప్రజాశక్తి- మాచర్ల
మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు మంచి రోజులు రానున్నాయి. రోగుల కష్టాలు కొంత వరకు తీరనున్నాయి. పవర్ గ్రిడ్ సదరన్ ఇంటర్ కనెక్టర్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లిమిటెడ్ ఆర్థిక సహాయం అందివ్వనుండటంతో ఆసుపత్రి ఆధునికంగా మారనుంది. నూతన పరికరాలు కొనుగోలుకు పవర్ గ్రిడ్ సంస్థ రూ.72.98 లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించింది. సామాజిక బాధ్యతలో భాగంగా పవర్ గ్రిడ్ సంస్థ ఈ నిధులు ఇవ్వనుంది. ఈ మేరకు శుక్రవారం పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రంగారావు, ప్లానింగ్ అధికారి జి.శ్రీనివాస్‌లు ప్రవర్ గ్రిడ్ సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ కె. నాగమోహన్‌రావుల మధ్య ఒప్పందాలు జరిగాయి. పవర్ గ్రిడ్ అందించే నిధులతో ఆసుపత్రికి అవసరమైన 16 రకాల కీలకమైన వైద్య పరికరాలు కొనుగోలు చేయనున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి సామాజిక బాధ్యతగా ఈ ఆర్థిక సహాయం అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

అండర్-17 ఫ్లోర్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఫ్లోర్ బాల్ అండర్ -17 బాల బాలికల జట్ల ఎంపికల ప్రక్రియ శనివారం ముగిశాయని స్కూల్ ప్రిన్సిపల్ జి.బర్నబాస్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 8, 9 వ తేదీలో చిలకలూరిపేటలో జరిగే రాష్ట్ర స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలో పాల్గొంటారని ఫ్లోర్ బాల్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లవరపు కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పుట్ట హేమంత్, పి.ఇ.టి లు సురేంద్ర, షరీఫ్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

బాలుర జట్టు : పల్నాడు జిల్లా బాలుర జట్టుకు 8వ తరగతి విద్యార్థులు జి.జస్వంత్, కె.రక్షన్ ఆనంద్, యస్.వీర వెంకట వరుణ్, యస్.శశాంక్, జె.రోహిత్, 7వ తరగతి విద్యార్థులు ఎల్.మణికంఠ రెడ్డి, బి.వెంకట గౌతమ్,6 తరగతి విద్యార్థులు ఎం.నాగ భాను ప్రసాద్, ఎం.జగత్, ఎం.షణ్ముఖ సాయి, కె.హర్షిత్, యు.హేమచంద్ర, జె.హర్షిత్, ఎం.హేమంత్, బి.మణిదీప్, కె.సాయి చరణ్ ఎంపికయ్యారు.

బాలికల జట్టు : బాలికల జట్టుకు 8వ తరగతి విద్యార్థినులు ఎం.హృదయ రెడ్డి, జి.వైష్ణవి, ఎం.దీప్తి ప్రియాంక, ఎన్.అశ్విత, షేక్.మహసిన్, 7వ తరగతి విద్యార్థినులు నిరీక్షణ, ఎన్.హంసిని, ఎ.హర్షిణి, జె.ఉపగన చౌదరి, 6వతరగతి విద్యార్థినులు ఎం.నిహారిక, ఎం.హర్షిణి, జి.రమాతేజ, జి.హాసినిలు ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జి.బర్నబాస్ అభినందించారు.

విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల
మాచవరం మండలంలోని పిలుట్ల గ్రామంలో ఉన్న జివిజికె పాఠశాలను శనివారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఫాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. పాఠశాలకు కొన్ని తరగతి గదులు, ప్రహరీ కావాలని స్థానికులు కోరగా.. అధికారులతో చర్చించి మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాల తనిఖీ
పిడుగురాళ్ల పట్టణంలోని 12వ వార్డులో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనిఖీ చేశారు. వైద్యశాల పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. రోగులకు ఏ మేరకు సేవలు అందుతున్నదీ ఆరా తీశారు. అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్న మాచవరం మండలం తెలుగు రైతు విభాగ అధ్యక్షుడు స్వర్ణ కృష్ణ కుమారుడు గోపిని పరామర్శించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
కృత్రిమంగా తయారు చేసేందుకు వీలు లేని రక్త కొరతను అధిమించడం కోసం యువతతోపాటు ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. చిలకలూరిపేట రోడ్డులో గల కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు 50 మందికి పైగా రక్తదానం చేశారు.



వ్యర్థాలతో గాలి, నీరు కలుషితం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
పర్యావరణ వ్యవస్థకు, మనిషి ఆరోగ్యానికి ప్రమాదకరమైన ఘన, ద్రవ వ్యర్థ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వి.విజయ్‌కుమార్ తెలిపారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శనివారం నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ అతిథి గృహంలో ఐటిసి బంగారు భవిష్యత్తు, సెర్ప్ సంస్థ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పోకడలు, వస్తు వినియోగం, ఆహార వృథాతో వ్యర్థాలు పెరిగి గాలి, నీరు, నేలలను కలుషితం చేస్తున్నాయన్నారు. పరిసరాలు దెబ్బతినడానికి, అంటు వ్యాధులు ప్రబలడానికి ఈ పరిణామాలే ప్రధాన కారణమన్నారు సమస్త జీవ జలాలను కలుషితం చేస్తున్న ఘన వ్యర్థాలు, వాటి మూలాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, దుష్ప్రభావాలను తగ్గించగలిగే శాస్త్రీయ విధానాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సెర్ప్ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, రీసోర్స్ పర్సన్ బొలయ్య, డిడబ్ల్యూఎస్సీ రమేష్, సలీం, ట్రైనర్ ఎంవి. ఫ్రాంక్లిన్, యాకోబు, సత్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయ్‌కుమార్

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి

రాజధానిలో పర్యటించిన సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు

ప్రజాశక్తి - తుళ్లూరు

రైతుల ఫిర్యాదులను మొక్కుబడిగా కాకుండా సంతృప్తికరంగా పరిష్కరించాలని సిఆర్‌డిఎ కమిషనర్ కె కన్నబాబు అన్నారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాక తొలి సారిగా శనివారం ఆయన రాజధాని గ్రామాల్లో పర్యటించారు. రాబోయే అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిరు ద్యోగుల్లో వృత్తి నైపుణ్యం పెంచాలని, అమరావతి నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల సౌకర్యాలపై దష్టి పెట్టాలన్నారు. డిప్యూటీ కలెక్టర్లు, సామాజిక అభివద్ధి విభాగ అధికార సిఆర్‌డిఏలోని అన్ని యూనిట్ల పరిధిలోని డిప్యూటీ కలెక్టర్లతో పెనుమాక యూనిట్ ఆఫీసులో సమావేశ మయ్యారు. రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, భూసేకరణ వంటి అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజధాని నిర్మాణ పనుల్లో ఎక్కడా అలసత్వం ఉండకూడదని, వేగంగా, పారదర్శకంగా పనిచేయాలని కోరారు. గ్రీవెన్స్ డేలో వచ్చే సమస్యలకు పరిష్కారాలు మొక్కుబడిగా కాకుండా పూర్తిగా రైతులు సంతృప్తి చెందేలా ఉండాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఆలస్యానికి కారణాలు తెలుసుకుని వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ల్యాండ్ పూలింగ్‌లో ఇంకా భూములివ్వని రైతులతో మాట్లాడి వారి అనుమానాలను నివృత్తి

అమరావతిలో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కన్నబాబు

చేసి సానుకూలంగా స్పందించేలా చూడాలని కమిషనర్ డిప్యూటీ కలెక్టర్లను ఆదేశించారు. రాజధానిలోని రాయపూడి వద్ద నిర్మిస్తున్న సిఆర్‌డిఎ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులను కార్యాలయం డిజైన్, పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం ఐకానిక్ టవర్స్ నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వ భవనాల సముదాయాని(ఏజిసి)కి అనుసంధానంగా ఉన్న అన్ని రకాల మౌలిక వసతుల పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఐకానిక్ టవర్ల దగ్గర జరిగిన డీ వాటరింగ్ పనులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం అన్ని పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకునేందుకు ఇంజినీరింగ్ విభాగ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ -గోపాల కష్ణారెడ్డి, హౌసింగ్ అండ్ బిల్డింగ్స్ చీఫ్ ఇంజినీర్- జి.వి పల్లంరాజు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ విభాగ చీఫ్ ఇంజినీర్ -సి.హెచ్ ధనుంజయ్, డిసిడిఓ బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజధాని పనుల్లో వలస కార్మికుల క్షేమం
నిరుద్యోగుల వృత్తి నైపుణ్యం ముఖ్యం..

రాజధాని ప్రాంతంలోని ప్రముఖ కట్టడాల పరిశీలన తర్వాత కమిషనర్ స్థానిక తుళ్లూరు యూనిట్ ఆఫీసులో సామాజిక అభివృద్ధి విభాగ అధికారులతో సమావేశ మయ్యారు. రాజధాని రైతులకు అందాల్సిన కౌలు, భూమి లేని పేదలకు అందుతున్న పింఛన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. రాజధాని ప్రాంతంలోని నిరుద్యోగ యువతలో పెంపొందించాల్సిన నైపుణ్యాల గురించి కూలంకుషంగా చర్చించారు. భవిష్యత్తులో రాబోయే అవసరాలను దష్టిలో పెట్టుకుని ఆయా రంగాలకు తగ్గట్టు యువతకు వివిధ అంశాల్లో నైపుణ్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రూప్ డైరెక్టర్ కష్ణమోహన్, సిఇ శ్రీనివాస్‌యాదవ్, డిసిడిఓబి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఈగల్ ఆర్గనైజేషన్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నగేష్ బాబు

ఈగల్ ఆర్గనైజేషన్ ఎస్పీగా నగేష్‌బాబు బాధ్యతలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఏపీ ఎస్పీ ఆరవ బెటాలియన్‌లో కమాండెంట్‌గా పనిచేస్తున్న కే. నగేష్‌బాబును ఏపీలో గంజాయి మాదక ద్రవ్యాలు మీద కొత్తగా ఏర్పాటు చేసిన ఈగల్ ఆర్గనైజేషన్‌కి ఎస్పీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన డిజిపి హరీష్ కుమార్ గుప్తాను కలిసి అభినందనలు తెలిపారు. ఈగల్ ఆర్గనైజేషన్ ఐజీ రవి కృష్ణను కలిసి అభినందించారు.

ముసుగులు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

బొమ్మలు, దిమ్మెలకు ముసుగులు

అమలులోకి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 3వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పార్టీ స్థూపాలకు, దిమ్మెలకు ముసుగులు వేశారు. శుక్రవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

మార్చి 8 వరకు గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల షెడ్యూలు నేపథ్యంలో ఎన్నికల కోడ్ మార్చి 8వ తేదీ వరకూ అమలులో ఉన్నందున కోడ్ ముగిసే వరకూ ప్రతి సోమవారం జరిగే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌తోపాటు డివిజన్, మున్సిపాలిటీ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యర్యక్రమాలు కూడా రద్దు అవుతాయని తెలిపారు.

కోర్టులు ఉత్తర్వులిచ్చినా పట్టించుకోని కూటమి ప్రభుత్వం

60వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షల్లో నాయకుల విమర్శ

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

చట్ట ప్రకారం ఏసీసీ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని, లేబర్ కోర్టు, హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఎసిసి కార్మికుల రిలే నిరాహార దీక్షలు 60వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కార్మిక నాయకురాలు టి. దుర్గాభవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా ఏసీసీ కార్మికుల సమస్యను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆయన అన్నారు. నారా లోకేష్ ఎన్నికల సమయంలో సమస్య పరిష్కరిస్తామని కార్మికులకు హామీ మంత్రి అయ్యాక ఆ మాటే మరిచారని విమర్శించారు. ఎసిసి కార్మికులకు యాజమాన్యంరూ.43 కోట్ల నష్టపరిహారం ఇచ్చేందుకు

కార్మికుల దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న దుర్గారావు

లోకేష్ కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం దీక్షలలో అల్లం విజయశ్రీ, టి.శారద, వై.రమాదేవి, దర్శి మల్లేశ్వరి, నారమ్మ కూర్చున్నారు. దీక్షలకు కూరపాటి స్టీవెన్, బి.అంకయ్య, ఎస్.కే.భాష, ఇస్మాయిల్, సుబ్బారావు, యెహోషువ, కృష్ణ, లాజరు, రామాంజియా, నాగేశ్వరరావు, వేముల లక్ష్మీ సంఘీభావం తెలిపారు.

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

హెచ్‌ఎస్‌బిసి టెక్నాలజీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో తమ కళాశాలలోని 7 గురు విద్యార్థులు రూ.9 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. శనివారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులు జి.రూపగాయత్రి, కె.సాయి సింధు, పి.వసుధ, వి.ఆశ్రిత త్రివేణి, బి.నీరజాక్షి, కె.విజయజేరుష, జి.అలేఖ్యను కళాశాల సిబ్బంది అభినందించారు. కంపెనీల అవసరాలకు అనుగుణంగా తమ కళాశాల విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతోపాటు సాంకేతిక, వ్యక్తిత్వ నైపుణ్యాలను పెంపొందిస్తూ, తగిన శిక్షణను ఇస్తున్నామని కళాశాలకరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు

వైసిపి ఫీజుపోరు పోస్టర్లు ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

వైఎస్‌ఆర్‌సిపి ఫీజుపోరు పోస్టరును ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త డి వేమారెడ్డి ఆవిష్కరించారు. శనివారం మంగళ గిరి నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ఎగనామం పెట్టాలనే ఆలోచనలో ఉన్నారని ఆరోపించారు. ఈ నెల 5వ తేదీన గుంటూరులో వైఎస్‌ఆర్సిపి ఫీజు పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు ఈదులముడి డేవిడ్ రాజు, పచ్చల రత్న కుమారి, మల్లవరపు సుధారాణి, వెంకటకష్ణ పాల్గొన్నారు.

మోటార్ వాహన చట్టాలను సవరించాలి

మాట్లాడుతున్న గాంధీ రాంమోహనరావు

ప్రజాశక్తి - తాడికొండ

మోటార్ వాహన చట్టాలను సవరించాలని సీఐటీయూ మండల అధ్యక్షులు యడ్లపల్లి గాంధీ రాంమోహనరావు అన్నారు. శనివారం తాడికొండలోని స్నేహ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటార్ వాహన చట్టం ఆటో కార్మికులకు తీవ్ర అన్యాయం చేకూర్చే విధంగా ఉందన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆటో డ్రైవర్‌లను బాధ్యులను చేస్తున్నా రని దీనిని తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. మంగళగిరికి రెండు ప్రైవేట్ బస్సులు నడపడం వలన బాడుగలు లేక కుటుంబం గడవడం కష్టతరంగా మారిందని ఆటో డ్రైవర్లు యూనియన్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు అధ్యక్షులుగా షేక్‌మహబూబ్ జానీ ఉపా ధ్యక్షులుగా పఠాన్‌రియాజ్ ఖాన్ ప్రధాన కార్యదర్శిగా కుక్క మళ్ళ బాబు జగ్జీవన్‌రావు సహ కార్యదర్శి షేక్ సుభానిని ఎన్నుకున్నారు. కార్యక్రమంల లో రైతు సంఘం నాయకులు సి.భాస్కరరావు ఆటోయూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ జాప్యంపై ఆరోపణలు

ప్రజాశక్తి - పెదకాకాని

బ్యాంకు వేలం వేసిన ఆస్థిని రిజిస్ట్రేషన్ చేయడానికి పెదకాకాని రిజిస్టర్ మీనమేషాలు లెక్కిస్తున్నారు. మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలోని కళ్యాణ మండపాన్ని బ్యాంక్ లోన్ నిమిత్తం కెనరా బ్యాంక్ వారికి తనఖాపెట్టారు. సదరు వ్యక్తి సకాలంలో లోన్ చెల్లించకపోవడంతో సంబంధిత ఆస్థిని వేలం వేశారు. వేలంలో దక్కించుకున్న వ్యక్తికి బ్యాంక్ అధికారులు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వవలసి ఉంది అయితే రిజిస్టర్ తాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేయవద్దని అన్నారని బ్యాంకు వారికి చెప్పటంతో వారు తహసీల్దారును అడిగారు. అయితే అలాంటివి ఏమీ తనకు తెలియదని రిజిస్ట్రేషన్ వ్యవహారం తన పరిధిలోకి రాదని తెలిపారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పురపాలక సంఘ పరిధిలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టారు. 20, 29వ వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమేష్‌బాబు పాల్గొని, పంపిణీని పరిశీలించారు. పింఛన్ల పంపిణీని తొలిరోజే శతశాతం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో డీఈ అబ్దుల్ రహీం, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

వృద్ధాశ్రమానికి వితరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

బ్యాంక్ ఆఫ్ బరోడా పాలడుగు శాఖ ఆధ్వర్యంలో స్థానిక అనాథ వృద్ధాశ్రమానికి వంట సామాగ్రిని అందజేశారు. సీఎస్ఆర్‌టీలో భాగంగా వీటిని సమకూర్చినట్లు బ్యాంక్ మేనేజర్ మనోజ్ కుమార్, తెలిపారు. సహాయ మేనేజర్ జాకీర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికులకు మద్యం దుకాణాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాల కోసం ఈ నెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సత్తెనపల్లి ఎక్సైజ్ సీఐ పి.విజయకుమార్ తెలిపారు. సత్తెనపల్లి ఎక్సైజ్‌స్టేషన్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ, ముప్పాళ్ల, రాజుపాలెం మండలాల్లోని గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల నుంచి మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తుదారుడు సంబంధిత మండల తహసీల్దార్ ప్రత్యేకంగా జారీ చేసిన గౌడ సబ్ కాస్ట్ సర్టిఫికెట్, నేటివిటీని దరఖాస్తుతోపాటు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సత్కారం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ వీరస్వామిని సంస్థ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక డిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరాస్వామిని సహాయ మేనేజర్ యెఱ్రయ్య, సూపరింటెండెంట్ మురళి, ఉద్యోగులు శాలువాతో సత్కరించారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చర్యలు

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. ఆయా అసోసియేషన్లకు అవసరమైన కార్యాలయాలను విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. శనివారం నరసరావుపేట కలెక్టరేట్‌లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల ఉన్నతికి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులపై అవగాహన కల్పించడమే సమావేశ ముఖ్య ఉద్దేశమన్నారు. త్వరలో అసోసియేషన్ కార్యాలయం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వయోవృద్ధులకు అవసరమైన చేతి కర్రలు అందుబాటులో ఉన్నాయన్నారు. వారి కోసం ప్రతి సోమవారం ఫిర్యాదుల రోజున బస్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. విభిన్న ప్రతిభావంతులు మూడు నెలలకోసారి పింఛన్ తీసుకోవచ్చని చెప్పారు. ఆస్తులను పిల్లలకు పంచిన తదుపరి నిరాదరణకు గురైన తల్లిదండ్రులకు నిబంధనలు మేరకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. తొలుత విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి సువార్త ఆ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పీడీ బాలూ నాయక్, ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ రంగారావు, ఎల్‌డీఎం రాంప్రసాద్, గృహ నిర్మాణ శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా విద్యా శాఖాధికారి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

కష్టపడి చదివితే విజయం తథ్యం

ప్రజాశక్తి-ఈపూరు : విద్యార్థులు కష్టపడి చదివితే లక్ష్యాలను సాధించవచ్చని అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వరద సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థినీ ప్రశ్నిస్తూ వ్యక్తిగతంగా వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు కష్టపడుతూ పిల్లల జీవితం బాగుండాలనే సంకల్పంతో చదివిస్తున్నారని, వారి కలలు సాకారం చేయాలన్నారు. చివరి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేయక మంచి ఫలితాలు సాధించే దిశగా చదవాలన్నారు. విద్యా బోధనపై ఉపాధ్యాయులతో చర్చించారు. మౌలిక వసతులను పరిశీలించారు. వనికుంట సమీపంలో నిర్మాణంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నూతన భవనం పనులు కొంతకాలంగా నిలిచిపోగా.. అందుకు గల కారణాలను ఆరా తీశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

చిలకలూరిపేట : పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్.చంద్రకళ శనివారం స్థానిక సుగాలి కాలనీలోని పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధతపై ఆరా తీశారు. స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. సగంలో నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కె.లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కె.తిరుపతిస్వామి పాల్గొన్నారు.

రిజర్వుడు మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నూతన మద్యం పాలసీలో భాగంగా 10 శాతం దుకాణాలను గీత కార్మిక వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుంటూరుకు సంబంధించి 13 మద్యం షాపులు కేటాయించారు. పల్నాడు జిల్లాకూ ఈ విధంగానే కేటాయించారు. రిజర్వుడు మద్యం షాపులకు ఈ నెల 5వతేదీలోగా అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు దాఖలు సాంకేతికపరమైన అంశాలపై శనివారం పల్నాడు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా ఎక్సైజ్ డిసి డాక్టర్ వి.శ్రీనివాసులు వివిధ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. మణికంఠ, నరసరావుపేట సిఐ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన షట్టరు ఏర్పాటు

సాగునీటికి తప్పిన ఆటంకం

ప్రజాశక్తి - రెంటచింతల

వారం రోజుల క్రితం దైదమేరుకు సంబంధించిన షట్టర్ విరిగిపోయి నీళ్లలో పడిపోయింది. దీంతో పూర్తిస్థాయిలో కాలువలకు నీటిని విడుదల చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి.. సీఈ శ్యాంప్రసాద్ దృష్టికి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకెళ్లారు. నీటి విడుదలను పూర్తిగా నిలిపివేస్తే, దిగువ భూములకు నీరందే పరిస్థితి లేదు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి నుంచి షట్టర్ ఏర్పాటు పనులను వేగవంతం చేశారు. సాగర్ కుడి కాలువ నుంచి బుగ్గ వాగు రిజర్వాయరుకు 2,500 క్యూసెక్కుల నీరు విడుదల అయ్యేలా చర్యలు చేపట్టారు. సాధారణంగా 8,700 క్యూసెక్కుల నీరు ప్రతిరోజూ విడుదలవుతుంది. బుగ్గవాగు నుంచి ఇతర కాలువలకు 3 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల చేశారు. ఈ నేపథ్యంలో క్రేన్‌తో చేపట్టిన పనులు కొలిక్కి వచ్చాయి శనివారం సాయంత్రానికి విరిగిపోయిన షట్టర్‌ను యథాప్రకారంగా అమర్చారు దైద, గొట్టిముక్కల మేజర్ల కింద 25,937 ఎకరాల అధికార ఆయకట్టు ఉండగా.. అనధికారికంగా 9,700 ఎకరాల వరకూ ఉంది. ఎమ్మెల్యే చొరవ, ఇంజనీర్ల కృషితో సమస్య కొలిక్కి వచ్చింది. షట్టర్ విరిగి నీటిలో పడిపోవడం, పైర్లు ఎండుముఖం పట్టడం బొగ్గవాగు చరిత్రలో ఇదే ప్రథమం. ఈ కార్యక్రమంలో కెనాల్ ఈఈ కృష్ణమోహన్, డీఈ లింగమూర్తి, జేఈఈలు శివయ్య, వెంకటేశ్వర్లు, రామయ్య పాల్గొన్నారు.

పనులు చేస్తున్న అధికారులు

రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

వాహనదారులు రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని మాచర్ల రూరల్ ఎస్ఐ పి.రవిబాబు అన్నారు. గురజాల డిఎస్పీ ఆదేశాల మేరకు మాచర్ల మండలం కంభంపాడు గ్రామంలో శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనదారులపై కేసులు నమోదు చేశారు. నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవిబాబు మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల్లో జరిగే రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోటం వల్ల అధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. నిబంధనలు పాటించటం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చనని తెలిపారు.

ఆలయంలో విగ్రహాల ధ్వసం

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరు శివారులోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ మండపంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు స్వామి వారి నామాల విగ్రహాలను కూలదోశారు. ఆలయంలో ఉన్నటువంటి మిగిలిన ఫొటోలను పగలగొట్టారు. శివలింగాన్ని రోడ్డు అవతలకు విసిరివేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు.. నిందితులను తక్షణమే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం గంటపాటు రాస్తారోకో చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నడూ ఇటువంటి దుశ్చర్యలను చూడలేదని వాపోయారు. ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. నిందితులను త్వరితగతిన పట్టుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండపంలో ఉన్న తోరణాలన్నీ కుప్పగా వేసి నిప్పుపెట్టి కాల్చివేసినట్లు గుర్తించామన్నారు. క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ నిపుణులను పిలిపించి ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. డాగ్ స్క్వాడ్స్ స్థానిక యూనియన్ బ్యాంకు వరకు వచ్చి ఆగిందని వివరించారు. స్థానికంగా ఇలాంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారని, భవిష్యత్తులో జరగకుండా సీసీ కెమెరాల సర్వేలెన్సు ఉండాలని పోలీసులు సూచించారు.

చెస్ క్రీడాకారులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కర్నూరులో ఆదివారం నుండి నిర్వహించే చెస్ పోటీల్లో పాల్గొంటున్న ఇద్దరికి చిలకలూరిపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన కీర్తి రూరల్ డెవలప్మెంట్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల వెంకట కోటయ్య శనివారం ఆర్థిక సాయం చేశారు. పేద విద్యార్థులకు తన సాయం ఎప్పుడూ ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోలిశెట్టి రామారావు, నీలం యేసురాజు, కొర్నెపాటి నాగరాజు పాల్గొన్నారు

రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికుల వయోపరిమితిని పెంచాలి

సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబుకు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికుల వయోపరిమితి పెంచాలని సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు కమిటీ కార్యదర్శి ఎం భాగ్యరాజు శనివారం సిఆర్ డిఎ కమిషనర్ కె.కన్నబాబుకు వినతిపత్రం అందజేశారు. సిఆర్‌డిఎ కమిషనర్‌గా తలు చేపట్టాక తొలిసారిగా కన్నబాబు తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయానికి వచ్చారు. కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం భాగ్యరాజు మాట్లాడుతూ తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి ప్రాంతంలో వ్యవసాయ కార్మికులుగా ఉన్న దళితులు, ఇతర పేదలు రాజధాని నిర్మాణం నేపథ్యంలో వ్యవసాయ పనులు లేక పారిశుధ్య కార్మికులుగా మారారని అన్నారు. జీతాలు సక్రమంగా అందకపోయినా, పీఎఫ్, ఈఎస్ఐ లేకపోయినా..కరోనా సమయంలో కూడా ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వర్తించారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులను '58 ఏళ్ళు దాటిన వారు పనిలోకి రావద్దని' శనివారం కొంతమంది అధికారులు చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భాగ్యరాజు చెప్పారు. రాజధాని ప్రాంతంలో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పారిశుధ్య కార్మికులకు అవసరమైన వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కమిషనర్ స్పందించి కార్మికుల వయో పరిమితిని 60 ఏళ్లకు పెంచాలని, ఈ మేరకు పారిశుధ్య నిర్వహణ ఏజెన్సీ నిర్వాహకులకు (కాంట్రాక్టర్లు) ఆదేశాలు ఇవ్వాలని భాగ్యరాజు విజ్ఞప్తి చేశారు.

సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబుకు వినతిపత్రం ఇస్తున్న భాగ్యరాజు

చేపపిల్లలను నదిలో విడుదల చేస్తున్న అధికారులు

ప్రకాశం బ్యారేజీ వద్ద చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

శనివారం సాయంత్రం 7.20 లక్షల చేప పిల్లలను అధికారులు నదిలో విడుదల చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 40 శాతం సబ్సిడీ తో, నీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల సమక్షంలో చాప పిల్లలను నీటిలో సీడ్ స్టాకింగ్ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ ఏ లక్ష్మీకుమారి హాజరయ్యారు. నిడుబ్రోలు మత్స్య క్షేత్రం నుండి ఒక లక్ష చేప పిల్లలు, టెండర్ ద్వారా ఎంపిక కాబడిన గాయత్రి ఫిష్ సీడ్ ఫారం కూచిపూడి వారి వద్ద నుండి 3.10 లక్షల చేప పిల్లలు, శ్రీ వీరభద్ర ఫిష్ ఫారం కైకలూరు వారి వద్ద నుండి 3.10 లక్షల చేప పిల్లలు మొత్తం 7.20 లక్షల చేప పిల్లలను అధికారులు విడుదల చేశారు. గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున అధికారులు చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మత్స్యశాఖ అధికారి పి గాలిదేముడు, నిడుబోలు ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎండి జైనుల్లా ఖాన్, మత్స్య శాఖ సహాయ పరిశీలకులు కే శివప్రసాద్, తాడేపల్లి మండల తాసిల్దార్ డి సీతారామయ్య, పోలకంపాడు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సైకం మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కాలేజి డైరెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో శ్రీమేధ అండ్ కెరీర్ డిగ్రీ కాలేజి విద్యార్థులు యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారని సంస్థ డైరెక్టర్లు శేషసాయిబాబు, సిఎ నందకిషోర్ తెలియజేశారు. బి.కాం కంప్యూటర్స్ విభాగంలో బట్టు షారోనికా 800 మార్కులకుగాను 700 మార్కులు, ఎ.మహేశ్వరి 680మార్కులు, షేక్.క్యూబాకౌసైన్ 672 మార్కులు, నెమలి స్తుతి హర్షిత 652 మార్కులు, బి.కాం జనరల్ విభాగంలో ఆలివ్ గ్లోరియానా 600 మార్కులకుగాను 522, రితిక కుమారి 488 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

అబ్బురపరిచిన మ్యాజిక్ షో

మ్యాజిక్ షో చేస్తున్న ఇంద్రజాలికుడు ఆదినారాయణ, ఆసక్తితో తిలకిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని పెనుమాక మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్నం జాదూగర్ మ్యాజిక్ షో విద్యార్థులను ఆకట్టుకుంది. ఇంద్రజాలికులు ఆదినారాయణ చేసిన పలు మ్యాజిక్కులు ఆకట్టుకున్నాయి. వీటిలో మానవులంతా సమానమే, ఐక్యమత్యంగా జీవించాలి అని సందేశాత్మకంగా విద్యార్థులతో చేయించిన మ్యాజిక్ విశేషంగా ఆకట్టుకుంది. చెడు అలవాటులకు దూరంగా ఉంటూ, మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని చేసిన మ్యాజిక్ అందరినీ అలరించింది. ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో దేవుడు. దేవత ఉన్నారంటే అది అమ్మానాన్న, గురువు లు మాత్రమేనన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుబ్బారావు, ఉపాధ్యాయులు యు. ఉదయ్‌చంద్, బి. కృష్ణ కుమారి, యు.కళామెర్సి, పిచ్చయ్య పాల్గొన్నారు.

షూటింగ్ పూర్తిచేసుకున్న 'కోటప్పకొండ స్థల పురాణం'

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాట్లాడుతున్న దిలీప్ రాజా

ఇటీవల చిత్రీకరించిన ఓటిటి చిత్రం "కోటప్పకొండ" పూర్తిగా ఎ.పిలో నే నిర్మాణం పూర్తిచేసుకుందని సిని దర్శ కులు, మా ఎపి వ్యవస్థాపకులు దిలీప్ రాజా తెలియచేశారు. స్థానిక మాఎపి కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎడిటింగ్, డబ్బింగ్, డిఐ, 5.1 సహ ఎపిలో పూర్తిచేసుకుందని ఆయన వెల్లడించారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా ఏపిలోనే పూర్తి చేశామని ఆయన చెప్పారు. ఆంధ్రకు చెందిన దర్శక, నిర్మాతలు ఇకపై ఎపి లోనే సినిమా నిర్మాణాలకు ముందం జ వేయాలన్నారు. పెదరావూరు ఫిలిం స్టూడియో పతా కంపై రూపొందిన కోటప్పకొండ స్థలపురాణ గాధను వాస్తవ సంఘటనలమేరకు చిత్రీకరించారని అన్నారు. దక్షయజ్ఞం లో సతీదేవి ఆత్మత్యాగాన్ని భరించలేక పరమశివుడు భూలోకంలోని త్రికూటాద్రిపై ప్రత్యక్షం అయిన దగ్గరనుండి కోటప్పకొండ మహత్తం వరకు జరిగిన కథను చిత్రీకరించారని అయన పేర్కొన్నారు. యువ దర్శకలు నరేష్, మణి వరన్ లు దర్శకత్వం వహిస్తూ తీసిన మొదటి సినిమాలో సినీ హీరో నరసింహరాజు నటించడం చిత్ర విజయానికి సోపానం అన్నారు. ఈ చిత్రాన్ని మహాశివరాత్రి సందర్బంగా కోటప్పకొండకు తరలివచ్చే లక్షలాది భక్తులు వీక్షించే ఏర్పాటును దేవస్థానం చైర్మన్ జమీందార్ శ్రీరామకష్ణ కొండలరావు, కార్యనిర్వాహణ అధికారి చంద్ర శేఖరరావు తగిన చర్యలు చేపట్టారన్నారు. నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సమర్పణలో రూపొందిన ఈచిత్రాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ, టూరిజం శాఖలు సంయుక్తంగా నిర్వహించనున్నాయని తెలిపారు.

పేద, ప్రతిభ గల విద్యార్థులకు నేడు స్కాలర్‌షిప్‌లు

ప్రజాశక్తి-గుంటూరు

'కష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ - గుంటూరు', ' కోపా - విసన్నపేట' వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలులో భాగంగా చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 268 మంది పేద విద్యార్థులకు ఆదివారం విసన్నపేటలో రూ.8.48 లక్షలు ఉపకార వేతనాలుగా పంపిణీ చేయనున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇందులో రూ.4.30లక్షలు తులసి సీడ్స్‌వారు 'కష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్' ద్వారా 130 మంది పేద విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం విసన్నపేటలోని వికాస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం మధ్యాహ్నం ప్రారంభ మవుతుందని, అతిథిగా తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యి వితరణ చేయనున్నట్లు తెలియజేశారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాగభూషణం

రేపు శ్రీ సత్య షిర్డీ సాయిబాబా మందిరం వార్షికోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీ సత్య షిర్డీ సాయిబాబా మందిర 19వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆలయ చైర్మన్, భారతీయ జనతా పార్టీ మీడియా ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం శనివారం పరిశీలించారు. వార్షికోత్సవానికి రూ.90 వేల మంది విచ్చేస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. రూ.70 వేల మందికి అన్నదానం ఉంటుందన్నారు. ఉదయం 5 గంటల 15 నిమిషాలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. జబర్దస్త్ టీంచే సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజిక్‌షో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ నిర్వాహకులు జవ్వాది సుబ్బారావు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఆటో డ్రైవర్లపై ప్రభుత్వం వేధింపులు నిలిపివేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆటో డ్రైవర్ల పై ప్రభుత్వం పోలీసులు చేత వేధింపులు గురిచేస్తుందని వాటిని వెంటనే నిలిపివేయాలని మంగళగిరి ఏరియా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి టి శ్రీరాములు అన్నారు. శనివారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో ఘాట్ రోడ్ ఆటో వర్కర్స్ యూనియన్ విస్తత సమావేశం సుందర బాబు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రవాణా చట్టం వలన రవాణా కార్మికులు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ఆ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం పదిమందితో నూతన కమిటీ ఎన్నికయింది. అధ్యక్షులుగా ఎన్,జగపతిబాబు, కార్యదర్శిగా కే. శివయ్య ఎన్నికయ్యారు.

గ్రామాల్లో రోడ్డు రవాణాపై దృష్టి సారించండి

ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలోని గ్రామ పంచాయతీలో రోడ్ల రవాణా పై దష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా పరిషత్ సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. శనివారం ఆయన మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యంలోని పలు రికార్డులు పత్రాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు ప్రజలకు మౌలిక అవసరాలను కల్పించాలని త్రాగునీరు పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.

కేంద్రం బాధ్యతైన రాజధాని ప్రస్తావనే లేదు

వై.నేతాజి, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. రాష్ట్ర విభజన హామీలు, రాజధాని నిర్మాణం విషయంలో మొండిచేయి చూపింది. బడ్జెట్‌ను పరిశీలిస్తే ఢిల్లీ, బీహార్‌లో ఎన్నికలను దృష్టిపెట్టుకుని ప్రవేశపెట్టినట్లు ఉంది. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుండి ఇప్పటి వరకూ అన్ని బడ్జెట్‌లలో ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రాని మొండిచేయి చూపిస్తూనే ఉంది. విభజన హామీల భాగంగా ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నేటికి పదేళ్లయినా రాజధాని ఎక్కడవేసిన గొంగళీ అక్కడే అన్న చందంగా ఉంది. ఈ బడ్జెట్‌లో రాజధాని అంశాన్ని అసలు ప్రస్తావనే తీసుకురాలేదు. పోలవరానికి రూ.5,936 కోట్లు, ప్రాజెక్ట్ అథారిటీకి రూ.54 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. కానీ కీలకమైన నిర్వాశితులకు పరిహారం గురించి మాట్లాడలేదు. ప్రత్యేకహోదా, కడపలో ప్రభుత్వ ఆధీనంలో ఉక్కు పరిశ్రమ హామీల ప్రస్తావనే లేదు. వేతన జీవులకు ట్యాక్స్ తగ్గించామని చెబుతూ ఊదరగొడుతూ ప్రజలపై నిత్యం జిఎస్‌టి పేరుతో భారాలు మోపుతున్నారు. బడ్జెట్‌లో స్కీమ్ వర్కర్స్ జీతాలు, వారికి కల్పించాల్సిన సౌకర్యాలు గురించి ప్రస్తావనే లేదు. వైద్యరంగంలో ప్రైవేటు భాగస్వామ్యం పెంచే విధంగా చేసిన ప్రతిపాదనలు వల్ల పేదలకు వైద్యం మరింత దూరమవుతుంది. పంటలకు మద్దతు ధరలు కల్పించకుండా, దొడ్డిదారిన వ్యవసాయ రంగంలో ప్రైవేటు వారికి కట్టబెట్టే విధానాలు ముందుకు తెచ్చారు. ఈ బడ్జెట్ మొత్తం పేద, మధ్యతరగతి ప్రజల నుండి వసూలు చేసి ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధంగా ఉంది.

డబుల్ ఇంజన్ సర్కార్ వైఫల్యం

వి.లక్ష్మణరెడ్డి, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు.

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు రిక్త హస్తాలు చూపించారు. డబల్ ఇంజన్ సర్కార్ విఫలమైంది. రాష్ట్రానికి విభజన చట్టంలో రావాల్సిన ప్రయోజనాలేవీ ప్రకటించలేదు. నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకోలేదు. పోలవరం ప్రాజెక్టును బ్యారేజ్‌గా మార్చారు. కూటమి ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం విచారకరం. రాజకీయ అవినీతితో కేంద్రంతో పోరాడే శక్తిని కోల్పోతున్నారు. కార్పొరేట్ శక్తులు బలోపేతం కావటానికి, ఆర్థిక అసమానతలు మరింత పెరగడానికి కేంద్ర బడ్జెట్ తోడ్పడుతుంది.

ప్రాజెక్టులకు కేటాయింపులు లేవు

షేక్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.

రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టులకు తగిన నిధుల కేటాయించకుండా అంకెల గారడీతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. కీలక ప్రాజెక్టులతోపాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించలేదు. రైల్వే ప్రాజెక్టులకు ప్రాధాన్యమివ్వకపోవడం మరీ దారుణం. ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై కపట ప్రేమ కనబర్చడం ఎన్‌డిఎ ప్రభుత్వానికి అలవాటే.

రాష్ట్రానికి ఎప్పటిలాగానే మొండిచేయి

జంగాల అజయ్‌కుమార్, సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ బడ్జెట్ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రస్తావనే లేకపోవడం విచారకరం. యథాతథంగా ఈ బడ్జెట్‌లో కూడా ఏపీకి మొండిచేయి దక్కింది. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి నిధులు, అమరావతి రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, కేంద్రీయ విద్యాసంస్థలకు నిధులు వంటి వాటిపై కనీసం నోరు మెదపలేదు. పంటలకు కనీస మద్దతు ధర గురించి ఎటువంటి ప్రకటనా చేయలేదు. వ్యవసాయంలో వెనుకబడిన జిల్లాలకు అమలు చేసే ధన, ధాన్య, కృషి యోజన పథకం కేవలం 100 జిల్లాలకే వర్తింప చేస్తూ సరిపెట్టారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించటం, ప్రభుత్వ రంగ సంస్థలలోని పెట్టుబడులను రెండో విడతగా ఉపసంహరించాలనుకోవటం, ఆస్తుల విక్రయం, ప్రైవేటు భాగస్వామ్యంతో మార్కెట్రెం మిషన్, ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించటం వంటి నిర్ణయాలు కార్పొరేటర్ అనుకూల అంశాలుగా ఉన్నాయి. దీనిని బట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకు కేంద్రం మరింత వేగవంతంగా అడుగులు వేస్తుందనేది స్పష్టమవుతోంది.

వేతన జీవులకు ఊరట కల్పించిన బడ్జెట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాయపన్ను ఉద్యోగులకు ఊరట కల్పించేలా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఎపిజిఇఎ) జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు దాదాపు 20శాతం మంది ఉద్యోగులు ఆదాయపన్ను క్రింద రూ.2 లేదా 3 వేల వరకు ఏడాదికి ఆదాయ పన్ను చెల్లిస్తున్నారని, ప్రభుత్వానికి నికరంగా ఆదాయం చెల్లించేది ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అని తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో స్టాండర్డ్ డిడక్షన్స్ పెంచకపోవడం బాధకరమైన అంశమన్నారు. 2026- 2027 బడ్జెట్లో స్టాండర్డ్ డిడక్షన్స్ కూడా 5 లక్షల వరకు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి లోటును భర్తీ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు క్రమం తప్పకుండా డిఎ, పిఆర్‌సి వచ్చేవని అభిప్రాయపడ్డారు.

మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

లావు శ్రీకృష్ణదేవరాయులు, నరసరావుపేట ఎంపీ

ఎంఎస్‌ఎంఇ (చిన్న, మధ్యతరహా) పరిశ్రమలకు ఈ బడ్జెట్‌లో బాగా ప్రోత్సాహకాలు ఇచ్చారు. ఎంఎస్‌ఎంఇలకు రూ.20 కోట్ల వరకు రుణం ఇచ్చేందుకు అవకాశం కల్పించారు. లెదర్ ఇండ్రస్టీ, ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రోత్సాహకాలు ఇచ్చారు. జలజీవన్ మిషన్ 2027-28 వరకు గడువు పొడిగింపు ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు అవకాశం ఏర్పడింది. దీనిద్వారా తమపార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ అమలుకు అవకాశం ఉంది. ప్లాస్టిక్ బొమ్మల తయారీ యూనిట్లను పెంచడం ద్వారా ఉత్పాదక రంగాలకు ప్రాధాన్యమిచ్చారు.

బీమా రంగంలో ఎఫ్‌డిఐ వందశాతం ప్రమాదకరం

వివికె.సురేష్, ఎల్‌ఐసి ఎంప్లాయీస్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ.

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డిఐ) 74 నుండి 100 శాతానికి పెంచాలని నిర్ణయించడం దేశ ఆర్థిక ప్రయోజనాలకు హానికరం. పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల విక్రయం వంటివి ఆర్థిక స్వావలంబనను దెబ్బతీసే చర్యలు. అధిక ధరల నేపథ్యంలో వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపును రూ.12 లక్షల వరకు పెంచడం, గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడం వంటివి కొంత మేరకు ఊరట కలిగించే సదుపాయాలు. అయితే కోట్లాది మంది కార్మికుల జీవన ప్రమాణాలను పెంచడంపై దృష్టి సారించలేదు. ఉపాధి హామీకి అవసరమైన నిధులు కేటాయించలేదు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ద్రవ్యోల్బణం, అధిక ధరలు, ఉపాధి కొరత, రైతులకు గిట్టుబాటు ధర చట్టబద్ధత, కోట్లాది మంది కార్మికులకు కనీస వేతనాలు పెంపుదల వంటి దేశ ప్రజల ముందున్న ముఖ్యమైన సమస్యలకు సరైన పరిష్కారాలను కేంద్ర బడ్జెట్లో ప్రకటించలేదు. ఒకపక్క వికసిత్ భారత్ లక్ష్యమంటూ ప్రకటించిన ప్రభుత్వం సుస్థిర, సమ్మిళిత, సమగ్ర అభివృద్ధిని సాధించే దిశగా తగిన ప్రణాళికను బడ్జెట్‌లో రూపొందించలేదు.

మధ్య తరగతికి మినహాయింపులు బాగున్నాయి

కోమటినేని శ్రీనివాసరావు, ప్రముఖ కంపెనీ సెక్రటరీ.

ఆదాయం పన్ను మినహాయింపులు మధ్య తరగతి ప్రజలకు మేలు చేస్తాయి. ప్రస్తుతం రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి పన్ను మినహాయింపు ఇచ్చారు. కొత్త రిజ్యూమ్‌లో ఈ విధానం వర్తిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.12.75 లక్షల వరకు మినహాయింపు ఇచ్చారు. దీంతో వేతన జీవులకు ఊరట కలిగింది. రూ.10 లక్షల ఆదాయం ఉంటే 30 శాతం శ్లాబ్ రేటును రూ.24 లక్షల వరకు పెంచడం ఎగువ మధ్య తరగతి ప్రజలకు కూడా ఊరట కలుగుతోంది. పాత రిజ్యూమ్‌లో మార్పులేమీ లేవు.

బిఇడి రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో బిఇడి కోర్సు మొదటి సెమిస్టర్‌కు గతేడాది ఆగస్టులో జరిగిన పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను శనివారం విడుదల చేశామని పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు తెలిపారు. పరీక్షలకు 1350 మంది హాజరవుగా 900 మంది బెనిఫిట్ పొందారని తెలిపారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.inలో పొందుపరిచామని పేర్కొన్నారు

డిగ్రీ 6వ సెమిస్టర్ ఇంటర్న్ షిప్, వైవావోస్ పరీక్షల షెడ్యూల్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ కోర్సులకు సంబంధించి 6వ సెమిస్టర్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, వైవావోస్ పరీక్షల ఫీజు షెడ్యూల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఎశివప్రసాదరావు శనివారం విడుదల చేశారు. ఈనెల 24వ తేదీలోగా ఫీజు చెల్లించాలని, రూ.100 అపరాధంతో ఈనెల 28వ తేదీలోగా చెల్లించొచ్చని చెప్పారు. 6వ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులు (వై 22 బ్యాచ్), సప్లమెంటరీ (వై 20 అండ్ వై 21 బ్యాచ్) విద్యార్థులు ఫీజు చెల్లించుకోవచ్చునని తెలిపారు. బీఎస్సీ, బీకాం, బిఎ, బిసిఎ, బిఎఓఎల్, బిహెచ్‌ఎం, బిబిఎం, బిబిఎం (హానర్స్), బీఎస్సీ (ఎఎస్‌ఎల్‌పి), బిఎస్‌సి (హెచ్‌ఎస్) కోర్సుల విద్యార్థులు ఈ పరీక్షలకు ఫీజు చెల్లించాలని సూచించారు. పరీక్షలు వచ్చేనెల 25వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఉంటాయన్నారు.

సచివాలయ సెక్రెటరీలకు షోకాజులు

ప్రజాశక్తి-గుంటూరు

పింఛన్ల పంపిణీ విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన 8 మంది వార్డు సచివాలయ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా జరుగుతున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీని శనివారం ఉదయం 6 గంటల నుండే ప్రారంభించాలని పలుమార్లు నోడల్ అధికారుల ద్వారా ఆదేశించామని పేర్కొన్నారు. అయినా డి.స్వాతి (18వ వార్డు సచివాలయం) రెవెన్యూ సెక్రటరీ, వై.ఫణి కిషోర్ (27) శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, ఎ.శ్రీనివాసరావు (115) అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, కె.మధుకిరణ్ (159) ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వి.సెబాస్టియన్ (184) రెవెన్యూ సెక్రటరీ, కె.స్వాతి (187) ఉమెన్ అండ్ వీకర్ సెక్షన్ ప్రొటెక్షన్ సెక్రటరీ, కె.రమణ అప్పలనాయుడు (187) ఎమినిటీస్ సెక్రటరీ, వి.ఉషారాణి (205) వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఉదయం 9 గంటల వరకు లాగిన్ అవ్వకపోవడం, పింఛను పంపిణీ ప్రారంభించక పోవడంపై షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరామని తెలిపారు.

కూటమి ఎమ్మెల్యేలకు చిక్కని పట్టు

వీక్షణం

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలల దాటినా ఇప్పటికీ శాఖల వారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికార పార్టీ నాయకులు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించడం లేదు. మూడు నెలలకు ఒకసారి జరిగే జిల్లా సమీక్షా కమిటీ సమావేశాల్లో మినమా మిగతా సమయాల్లో వాటిపై దృష్టి పెట్టడం లేదు. అధికారులు కూడా చాలా అంశాల్లో మొక్కుబడిగా స్పందిస్తున్నారేగాని క్షేత్ర స్థాయిలో పరిశీలన లేదు.

ఏటా జిల్లాలో సాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయి. వీటిపై జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులతో జిల్లా నీటి పారుదల సలహా కమిటీ సమావేశాలు జరగడం లేదు. ఉచిత సిలిండర్ పథకంలో భాగంగా ఇప్పటికీ చాలా మంది అర్హులకు వారి ఖాతాల్లో నగదు జమవడం లేదు. ఎవరికి సొమ్ములు పడలేదో పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టించు కోవడం లేదని డిఆర్‌సి సమావేశంలో సభ్యులు ప్రస్తావించారు.

మార్కెటింగ్ శాఖ తరఫున నిర్మాణాల విషయంలో కూడా తీవ్ర జాప్యమవుతోంది. గుంటూరు నగరంలోని కృష్ణనగర్ రైతుబజారులో కనీస వసతులు లేకున్నా ఒక్కో దుకాణం నుంచి భారీగా అద్దెలు వసూలు చేస్తున్నారు. పొన్నూరులో మార్కెటింగ్ గిడ్డంగుల నిర్మాణంలో జాప్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశం లో అధికారులు సీరియస్‌గా స్పందించడం లేదని ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. రేషన్ మాఫియా పెట్రేగి పోతున్న అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. గుంటూరులో విలీన గ్రామాల సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయి.

అధికారుల్లో గత ప్రభుత్వంలో మాదిరిగానే ఇప్పుడు అదే ధోరణి కొనసాగుతోంది. వివిధ రకాల పథకాల అమలులో ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం ఉండటం లేదు. మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యేలతో కనీసం నెలకు ఒక సమావేశం నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని సీనియర్ ఎమ్మెల్యే ఒకరు వ్యాఖ్యానించారు. గతంలో ఇలాగే జిల్లా కలెక్టర్లు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించడం వల్ల జిల్లా అధికారుల మధ్య సమన్వయం పెరిగేది. అంతే కాకుండా చాలా శాఖల అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాము. అనుమతి రావాల్సి ఉంది.. అని చెబుతూ మిన్నకుండి పోతున్నారని, తమకు సమాచారం చెబితే మంత్రుల ద్వారా ఉన్నతాధికారులకు చెప్పి అనుమతి తెప్పిస్తాం కదా అని కొంతమంది ఎమ్మెల్యేలు అంటున్నారు. నిధులతో సంబంధం లేని పనుల విషయంలోనూ అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోజువారీ పాలన, సీజన్‌ల వారీగా స్పందించాల్సిన అవసరం ఉన్న అంశాల్లో కొంతమంది అధికారులు మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీలో జాప్యం నిదర్శనం.

(ఎ.వి.డి. శర్మ)

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' రద్దు

ప్రజాశక్తి - తెనాలి : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, సబ్ కలెక్టర్, మున్సిపల్, మండల స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం మార్చి నెల 8వ తేదీ వరకు రద్దు చేసినట్లు సబ్ కలెక్టర్ సంజనా సింహ శనివారం తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.